రేబిస్ వ్యాధి ప్రాణాంతకం


జామి: జామిలో పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ వేస్తున్న పశువైద్యాధికారి అప్పలనాయుడు

• పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు


చీపురుపల్లి: చీపురుపల్లి పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు టీకాలు వేస్తున్న ఏడీ శారద

కుక్క కాటుతో వ్యాపించే ప్రాణాంతక రేబిస్ వ్యాధిపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఆర్.శారద, గంగాధర్, కృష్ణ, గరివిడి వెంకటేశ్వర వెటర్నరీ కళాశాల డీన్ మక్కేన శ్రీను, పశువైద్యాధికారులు సూచించారు. శనివారం ప్రపంచ జూనోసిస్ డేను పురస్కరించుకుని చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గాల్లోని పశు వైద్య శాలల్లో పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈసందర్భంగా పెంపుడు కుక్కల యజమానుల కు పశు వైద్యాధికారులు అవగాహన కల్పించారు. లూయీ పాశ్చర్ అనే శాస్త్రవేత్త 1885 జూలై 6న రేబిస్ వ్యాధికి టీకాను కనిపెట్టారని చెప్పారు.కుక్క కాటుకు గురైతే తప్పనిసరి గా షెడ్యూల్ ప్రకారం ఆరుసార్లు టీకాలు వేయించుకోవాలన్నారు. జంతువుల నుంచి వచ్చే వ్యాధులు చాలా ప్రమాదకరమని, వైద్యుల సూచనలు పాటించాలన్నారు. రేబిస్ వ్యాధి రాకుండా కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయించాలని సూచించారు.

– సాక్షి నెట్ వర్క్


చీపురుపల్లిరూరల్(గరివిడి):గరివిడి వెటర్నరీ కళాశాలలో పెంపుడు కుక్కలకు టీకాలు వేస్తున్న డీన్ మక్కేన శ్రీను


గంట్యాడ: గంట్యాడ పశువైద్యశాలలో పెంపుడు కుక్కకు టీకా వేస్తున్న ఏడీ కృష్ణ


కొత్తవలస: కొత్తవలసలో కుక్కలకు టీకాలు వేస్తున్న ఏడీ గంగాధర్


మెరకముడిదాం: మెరకముడిదాం పశువైద్య కేంద్రంలో పెంపుడు కుక్కలకు టీకాలు వేస్తున్న వైద్యాధికారి హైమావతి


లక్కవరపుకోట: ఎల్.కోట పశువైద్యకేంద్రంలో కుక్కలకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి గాయత్రీదేవి


వేపాడ: వేపాడ పశువుల ఆస్పత్రిలో పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యుడు సింహాచలంనాయుడు


దత్తిరాజేరు: దత్తిరాజేరులో పెంపుడు కుక్కలకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి అవినాష్

క్లుప్తంగా

విద్యాసామగ్రి వితరణ


విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేస్తున్న సర్పంచ్ సావిత్రి, శ్రీరామ ట్రస్టు కార్యదర్శి మధురవాణి

లక్కవరపుకోట: శ్రీరాంపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన శ్రీరామ చారిటబుల్ ట్రస్టు విద్యాసామగ్రి వితరణ చేసింది. పాఠశాలలోని 34 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు,పెన్సిళ్లు తదితర విద్యా సామగ్రిని సర్పంచ్ వడ్లమాని సావిత్రి శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీరామ ట్రస్టు కార్యదర్శి వేదుల మధురవాణి, న్యాయవాది వేదుల సోమేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

దగా చేస్తే క్రిమినల్ కేసులు


ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న ఏఓ రవీంద్ర

శృంగవరపుకోట: మండల కేంద్రంలోని ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాల దుకాణాల్లో ఏఓ కె.రవీంద్ర శనివారం తనిఖీలు చేశారు. ఎరువులు, క్రిమిసంహారక మందుల సేల్స్, స్టాక్ రిజిస్టర్లను, డీబీటీ మెషిన్లు, వాటి లైసెన్స్‌లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు బలవంతంగా క్రిమిసంహారక మందులు విక్రయించడం, తేదీ ముగిసిన ఎరువులు, మందులు విక్రయం, నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు అమ్మకాలు చేసినా, స్టాక్‌లో చూపకుండా ఎటువంటి అమ్మకాలు చేసినా కేసులు తప్పవని చెప్పారు. రైతుకు విక్రయించిన ప్రతీ ఒక్కదానికి రశీదు ఇవ్వాలని చెప్పారు. ఆయన వెంట వ్యవసాయశాఖ ఉద్యోగులు రవిచంద్ర, చంద్రశేఖర్ ఉన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

శృంగవరపుకోట: ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని శ్రీగురు వానప్రస్థాశ్రమం నిర్వాహకులు చెప్పారు. పట్టణం నుంచి పెద ఖండేపల్లి వెళ్లే రహదారిలో ఉన్న ఆశ్రమంలో శనివారం సామూహిక ధ్యానం కార్యక్రమం నిర్వహించారు. సుమారు 50 మందికిపైగా సాధకులు పాల్గొని ధ్యానం చేశారు. ప్రతీ శనివారం సాయంత్రం 4గంటల నుంచి 6గంటల వరకూ సత్సంగం, సామూహిక ధ్యానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆశ్రమ నిర్వాహకులు చెప్పారు. ఆసక్తి ఉన్నవారు ఎవ్వరైనా పాల్గొనవచ్చని తెలిపారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం


షిర్డీ సాయిబాబాకు పూజలు చేస్తున్న భక్తులు

మెరకముడిదాం: బిళ్లలవలస గ్రామంలో లక్ష్మీ గణపతి దత్తాత్రేయ సమేత షిర్డీ సాయి ఆలయ వార్షికోత్సవాన్ని ఆలయ ధర్మకర్త సాగి వెంకటసూర్యనారాయణవర్మ, సాగిశివ వర్మ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకుడు ఆరవెల్లి అప్పల నరసింహాశర్మ భక్తులతో బాబాకు ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయం వద్ద భక్తులకు మధ్యాహ్నం అన్నదానం చేశారు.

వారాహి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం


పూజలందుకుంటున్న రాజరాజేశ్వరీదేవి అమ్మవారు

బొండపల్లి: మండలంలోని దేవుపల్లి రాజరాజేశ్వరిదేవి ఆలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు దూసి శ్రీధర్ శర్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మెరకముడిదాం: మండల కేంద్రం మెరకముడిదాం గ్రామానికి ఆదివారం ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ శాఖ ఏఈ రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లకు ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపట్టనున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పంపిణీకి సిద్ధంగా పశుగ్రాసం విత్తనాలు


ఎస్.కోటలో మహిళా రైతుకు విత్తనాలు అందజేస్తున్న ఏడీ చలపతిరావు

శృంగవరపుకోట: పాడి పశువుల సంరక్షణ కోసం పశువైద్య కేంద్రాల్లో రాయితీపై పశుగ్రాసం విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఎస్.కోట పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ బి.చలపతిరావు చెప్పారు. ఎస్.కోట మండలానికి 1,500 కిలోలు, వేపాడ మండలానికి 1,500కిలోలు పశుగ్రాసం విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేసిందని తెలిపారు. విత్తనాలను పశువుల ఆస్పత్రుల్లో, రైతు సేవా కేంద్రాల్లో 75శాతం రాయితీపై పశుసంవర్ధకశాఖ సిబ్బంది అందిస్తారని, పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున, ఉబాలు పూర్తయితే పశువులకు పచ్చిమేత ఇబ్బందులు లేకుండా ఉండేందుకు పశుగ్రాసం విత్తనాలు చల్లుకోవాలన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి


బాబూ జగ్జీవన్‌రామ్ గురించి విద్యార్థినులకు వివరిస్తున్న ఉపాధ్యాయినులు

లక్కవరపుకోట: స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, భారత దేశ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని స్థానిక గురుకుల బాలికల పాఠశాలలో శనివారం నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఉపాధ్యాయినులు, విద్యా ర్థినులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలను ఉపాధ్యాయినులు విద్యా ర్థినులకు వివరించారు.

డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

శృంగవరపుకోట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.కేశవరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తమ కళాశాలలో బీఏ పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, బీకాం, బీఎస్సీ కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ కోర్సులు అందుబాటులో ఉన్నట్టు పేర్కొన్నారు. అడ్మిషన్ కావాల్సిన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో సంప్రదిస్తే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి, ప్రవేశం కల్పిస్తామని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈనెల 10వ తేదీతో ముగుస్తుందని స్పష్టం చేశారు.

అర్హులందరికీ సీసీఆర్ కార్డులు


గొల్లుపాలెంలో కౌలు రైతులకు కార్డులు అందజేస్తున్న ఏఓ మల్లికార్జునరావు

బొండపల్లి: గ్రామ సభల ద్వారా కౌలు రైతులను గుర్తించి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పంట సాగు హక్కు పత్రాలు (సీసీఆర్సీ)అందజేస్తున్నామని ఏఓ పి.వి.మల్లికార్జునరావు తెలిపారు. మండలంలోని దేవుపల్లి,బి.రాజేరు, గొల్లుపాలెం గ్రామాల్లో శనివారం గ్రామసభలు నిర్వహించి అర్హత గల కౌలు రైతులకు సీసీఆర్సీలు (క్రాప్ కల్టివేటెడ్ రైట్స్ కార్డు) అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూయజమానులకు ఎటువంటి నష్టం లేకుండా ప్రభుత్వం అందించే వ్యవసాయ సంబంధ రాయితీలు,పెట్టుబడిసాయం కౌలు రైతులు పొందేందుకు ఈ కార్డులు ఉపయోగపడతాయని చెప్పారు. బి.రాజేరు,గొల్లుపాలెం గ్రామాల సర్పంచ్‌లు ఈదుబిల్లి కృష్ణ, పోతల రమణమ్మ,పోతల కన్నంనాయుడు, ఏఓఈ సంతోష్‌కుమార్, వీపీఏలు పాల్గొన్నారు.

స్టూడెంట్ కిట్ల పంపిణీ


జామి: కుమరాం కేజీబీవీలో విద్యార్థినులకు స్టూడెంట్ కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి


చీపురుపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కళా వెంకటరావు


దత్తిరాజేరు: ఇంగిలాపల్లిలో విద్యార్థులకు కిట్లు అందజేస్తున్న పేరేంట్స్ కమిటీ చైర్‌పర్సన్,హెచ్‌ఎం

జామి: మండలంలో కుమరాం కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో విద్యార్థినులకు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి శనివారం స్టూడెంట్ కిట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని విద్యార్థినులకు సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఉన్నాయని చెప్పారు. తహసీల్దార్ రాంబాయి, ఎంపీడీఓ తిరుమలరావు, ఎంఈఓ జయశ్రీ, గంగరాజు, కేజీబీవీ ఎస్‌ఓ జ్యోతి, మాజీ జెడ్పీటీసీ బండారు పెదబాబు, నాయకులు వర్రి రమణ,ఎర్నాయుడు, శ్రీలక్ష్మి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొస్తాం

చీపురుపల్లి: సీఎం చంద్రబాబునాయుడు పరిపాలనలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురానున్నట్టు ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పట్టణంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు శనివారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. హెచ్‌ఎం చంద్రశేఖర్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇంగిలాపల్లిలో..

దత్తిరాజేరు: మండలంలోని ఇంగిలాపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను ఆ పాఠశాల పేరేంట్స్ కమిటీ చైర్‌పర్సన్ మహాలక్ష్మి శనివారం పంపిణీ చేశారు. హెచ్‌ఎం రాము నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం


బల్లంకిలో నవధాన్యాలసాగును పరిశీలిస్తున్న డీఎల్‌ఎంపీ రామస్వామినాయుడు

వేపాడ: ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగుచేసిన పంటలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని విజయ నగరం జిల్లా ప్రకృతి వ్యసాయం పరిశోధన కేంద్రం నిపుణులు (డీఎల్‌ఎంపీ) రామస్వామినాయుడు తెలిపారు. మండలంలోని బల్లంకి, భర్తవానిపాలెం గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయ న రైతులతో మాట్లాడుతూ న్యూట్రీ కిచెన్ గార్డెన్ విధానంలో భాగంగా కుటుంబానికి సరిపడే కూరగాయలన్నీ ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేసుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంలో పండించిన పంటలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. అనంతరం వేపాడ కార్యాల యంలో ప్రకృతి వ్యవసాయ, వెలుగు సిబ్బందితో సమావేశమయ్యారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలని, సేంద్రియ ఎరువులు, కషాయాలు, ద్రవ, ఘన జీవామృతాల తయారీపై శిక్షణ ఇవ్వాలని సూచించారు.మండల ప్రకృతి వ్యవసాయసిబ్బంది వసంత, సన్యాసమ్మ, ఈశ్వర్, రాము, రామలక్ష్మి, ఈశ్వరమ్మ సుస్థిర వ్యవసాయకేంద్రం సిబ్బంది చిన్న వెంకటరావు పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ


మొక్కలు నాటుతున్న ఎంఈఓలు, జియో రామకృష్ణ, ఉపాధ్యాయులు

వేపాడ: పర్యావరణ పరిరక్షణకు, కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని గ్రీన్‌ఎర్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు (జియో) బి.రామకృష్ణ, ఎంఈఓలు జగదీశ్వరరావు, బాలభాస్కరరావు సూచించారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'పర్యావరణ పరిరక్షణ'పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మా ట్లాడుతూ అడవుల విస్తీర్ణం తగ్గిపోతున్నందున కలుగుతున్న నష్టాన్ని నివారించేందుకు సామాజిక అడవుల పెంపకం అవసరమని చెప్పారు. శుభకార్యాలు, పుట్టిన రోజులు వంటి సందర్భాల్లో మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం క్రీడా మైదానం చుట్టూ మొక్కలు నాటి, వాటిని వ్యాయామ ఉపాధ్యాయులు డి.ప్రసాదరావు, విద్యార్థులకు దత్తత ఇచ్చారు. ఉపాధ్యాయులు చినబాబు, కృష్ణస్వామి, దేముడు, వరప్రసాద్, వెంకటరావు, ప్రసాద్, రాధిక, విజయలక్ష్మి,వెంకటరమణ పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి

• మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ హైమావతి


మాట్లాడుతున్న ఎంపీపీ హైమావతి

గంట్యాడ: వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఎంపీపీ పీరుబండి హైమావతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. వ్యవసాయం, విద్య,ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్ అండ్‌బి, స్త్రీ, శిశు సంక్షేమ, విద్యుత్, రెవెన్యూ, గృహ నిర్మాణం, ఇరిగేషన్ తదితరల శాఖలపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో తరచూ పారిశుద్ధ్య పనులు చేయించాలని సూచించారు. ప్రస్తుతం మలేరి యా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, ఎక్కడా మురుగునీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. వీధి కాలువుల్లో పూడికలు తీయించాలని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు సంయుక్తం గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు సభ దృష్టికి పలు సమస్యలను తీసుకు వచ్చారు.పీఎం కిషాన్ పథకం క్రింద కొంత మంది రైతులకు పెట్టుబడి సాయం జమ కావడం లేదని, సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున రాష్ట్ర ప్రభుత్వం నుంచి రైతు భరోసా సహాయం అందలేదని, ఈ విషయంపై ముఖ్యమంత్రికి మండల పరిషత్ నుంచి లేఖ రాయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా విద్యాశాఖ అధికారులు చూడాలని సూచించారు. చినమానాపురం ఎస్సీ కాలనీకి 15 రోజులుగా విద్యుత్ సరఫరా కావడం లేదని వెంటనే సరఫరాను పునరుద్ధరించేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, గ్రామసచివాలయాల్లో విలేజ్ సర్వేయర్లు అందుబాటులో ఉండేలా చూడాలని ఎంపీడీఓను కోరారు. ఆర్‌అండ్‌బీ రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని, వీటి వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. వైస్ ఎంపీపీ కిలపర్తి వెంకటలక్ష్మి, తహసీల్దార్ నీలకంఠేశ్వరరెడ్డి, ఎంపీడీఓ భవాని, ఈఓపీఆర్డీ ఉమ, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ జయంతి వేడుకలను విజయవంతం చేయండి


చీపురుపల్లి: మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


చీపురుపల్లి రూరల్ (గరివిడి): మాట్లాడుతున్న ఏఎంసీ మాజీ చైర్మన్ విశ్వేశ్వరరావు

చీపురుపల్లి: దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను మండల వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఈనెల 8వతేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం తెలిపారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో నిలిచిపోయే విధంగా వైఎస్. రాజశేఖర్‌రెడ్డి పాలన అందించారన్నారు.ఆ మహానేత జయంతి నేపథ్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని వైఎస్సార్ విగ్రహం వద్ద వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈకార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సర్పంచ్లు, ఎంపీటీసీలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

9న మాజీ మంత్రి బొత్స పుట్టిన రోజు వేడుకలు

మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలను ఈనెల 9వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు ఇప్పిలి అనంతం తెలిపారు. ఉదయం 10 గంటల కు కేక్ కటింగ్ తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. జిల్లా పరిషత్ చైర్మన మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ హాజరవుతారని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సర్పంచ్, ఎంపీటీసీలు హాజరు కావాలని కోరారు. పార్టీ నాయకులు మీసాల వరహాలనాయుడు, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, దన్నాన జనార్ధనరావు, పతివాడ రాజారావు, బెల్లాన త్రినాథరావు, ఇప్పిలి గోవింద, రేవల్ల సత్తిబాబు, గిరిడ రాందాసు, ఇప్పిలి తిరుమల, గవిడి సురేష్, కొసిరెడ్డి రమణ, కరణం ఆది, కోరుకొండ దాలయ్య, కర్రోతు ప్రసాద్ పాల్గొన్నారు.

చీపురుపల్లి రూరల్ (గరివిడి): గరివిడిలో సోమవారం నిర్వహించనున్న వైఎస్సార్ జయంతిని విజయవంతం చేయాలని జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొనిశ కృష్ణంనాయుడు కోరారు.గరివిడిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆ పార్టీ మండల నాయకుల సమావేశం శనివారం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 8వ తేదీ ఉదయం 8 గంటలకు గరివిడిలోని వైఎస్సార్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహించ నున్నామని తెలిపారు. అలాగే ఈనెల 9న మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా గరివిడి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆరోజు ఉదయం 9 గంటలకు కేక్ కట్ చేసి, వేడుకలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. పీఏసీఎస్ అధ్యక్షుడు లెంక శ్రీరాములు, ఎలకల అప్పలనాయుడు, ఎడ్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ జయంతి వేడుకలు రేపు

దత్తిరాజేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను గజపతినగరం నియోజకవర్గ కేంద్రంలో సోమవారం నిర్వ హించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ నాయకులకు పిలుపునిచ్చారు.

వలస లబ్ధిదారులకు పింఛన్లు అందించండి

చీపురుపల్లి: సామాజిక పింఛన్ల లబ్ధిదారుల్లో వలస వెళ్లిన వారు ఉంటే, వారి కోసం మూడు నెలలు వరకు వేచి చూసి గ్రామాల కు వచ్చిన తర్వాత పింఛన్ అందజేయాలని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అన్నిశాఖల అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. శాఖల వారీగా పురోగతి, ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లా డుతూ పింఛన్ల పంపిణీ శతశాతం పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ వేతనదారులకు పూర్తిస్థాయిలో డబ్బులు అందుతున్నాయో లేదో చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక దృష్టి సారించి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. కుక్క కాటు, పాము కాటుకు సంబంధించిన వ్యాక్సిన్లు ఆస్పత్రుల్లో సిద్ధంగా ఉంచాలని, ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా చూసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. ఎంపీడీఓ శ్వేత, తహసీల్దార్ ఎన్.ప్రసాద్, టీడీపీ నాయకులు కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు, రౌతు కామునాయుడు, ముల్లు రమణ, దన్నాన రామచంద్రుడు, గవిడి నాగరాజు, రౌతు రమేష్, జనసేన నేతలు విజనగిరి శ్రీను, కోట్ల కృష్ణ, బీజేపీ నాయకులు ఇప్పిలి నీలకంఠం, రాజు తదితరులు పాల్గొన్నారు.